18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 7 అక్టోబర్ 2024 | పేజీలు 8

## యోగ నరసింహుని అలంకరణలో శ్రీ మలయప్ప స్వామి

### - సింహ వాహనంపై భక్తులకు కనువిందు చేసిన స్వామివారు



**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన ఆదివారం ఉదయం శ్రీ మలయప్పస్వామి సింహ వాహ నంపై యోగనరసింహుడి అలంకారంలో దర్శనమి చ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుం డగా, భక్తజన బృందాలు భజనలు, కోలా టాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

**సింహ వాహనం–ధైర్యసిద్ధి...**

శ్రీవారు మూడోరోజు ఉదయం దుష్ట శిక్షణ, శిష్టరక్షణ కోసం

మిగతా 2

## చిన్నారి ఆస్పియా తల్లిదండ్రులకు న్యాయం చేస్తాం

### - హెూంమంత్రి వంగలపూడి అనిత

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఊబేదు ల్లా కాంపౌండ్లో నివాసం ఉన్న అజమతుల్లా కు మార్తె అస్పియా(7)ను కిడ్నాప్ చేసి హతమార్చ డంతో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎండి అబ్దుల్ ఫరూక్ ఆదివారం చిన్నారి అస్పియా కుటుంబానికి వచ్చి చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించి మనో ధైర్యాన్ని నింపి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడించడం జరి గింది. ఈ సందర్భంగా హెూం మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత నెల 29వ తేదీ ఏడు గంటలకు ఇంటి ముందర ఆడుకుంటున్న చిన్నారి అస్పియా కనపడకపోవడంతో వారి తల్లి దండ్రులు వారి సమీప బంధువులతో చుట్టుపక్కల వెదికి కనపడకపోవడంతో రాత్రి పది న్నర గంటలకు మా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా 12 బృందాలతో అన్ని కోణాల్లో గాలింపు చర్యలు చేపట్టిన అయినను పాప జాడ కనబడలేద న్నారు. అయితే ఈనెల రెండవ తేదీన పట్టణ శివారులో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో చిన్నారి అస్పియా శవమై కనిపించడం చాలా బాధాకరమ న్నారు. పోలీసులు

మిగతా 2



## ముత్యపుపందిరి వాహనంపై

## భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ మలయప్ప



**తిరుమల మేజర్‌న్యూజ్:** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజు ఆదివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు ముత్యపు పందిరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ మలయప్పస్వామివారు శ్రీదేవి, భూదేవితో కలిసి బకాసుర వధ అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో

మిగతా 4








# శ్రీ మలయప్ప స్వామి

(మొదటి పేజీ తరువాయి...)

సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపించారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బివిఎల్ ఎన్ చక్రవర్తి, టీటీడి ఈవో జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి దంపతులు, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి ఆస్పియా తల్లిదండ్రులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి...)

అన్ని రకాలుగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ చిన్నారిని కాపాడలేకపోయామని దీనిపై చింతిస్తున్నామన్నారు ఇలాంటి ఘటన జరగడం రాష్ట్రంలోనే సంచలనం కావడంతో మేము ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీతో మాట్లాడి కేసు వివరాలు గురించి అడిగి తెలుసుకొని సమీక్ష నిర్వహించడం తో నిందితులను మా పోలీసులు శరవేగంగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టడం జరిగిందన్నారు కానీ వైయస్సార్ పార్టీ నాయకులు అత్యాచారం చేసి చంపి పడేశారని ఎలా మాట్లాడుతారు అన్నారు. శవ రాజకీయాలు చేయడం కొరకే వైసిపి నేతలు వారిపార్టీకి చెందిన సాక్షి ఛానల్ లో అత్యాచారం జరిగినట్లు దుష్ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారన్నారు. గత వైసిపి పాలనలో ఎంతోమంది మహిళలు చిన్నారులు పైన అత్యాచారాలు హత్యలు జరిగిన ఏ ఒక్క కేసు ఐదేళ్ల కాలంలో చేదించిన పాపన పోలేదన్నారు మేము దానిపై పోరాటం చేస్తే మాపైన అట్రాసిటీ కేసులు నమోదు చేసి ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంతూరు పులివెందులలోనే ఒక పాపను అత్యాచారం చేసి హత్య చేస్తే మేము వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మమ్మల్ని అడ్డుకొని మాపై కేసులు నమోదు చేశారన్నారు ఈ విషయాన్ని రాజకీయం చేయడం కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుంగనూరుకు వస్తున్నామని ప్రకటనలు చేయడం జరిగిందన్నారు దానికి మేము స్వాగతిస్తున్నాం అన్నారు వారి కుటుంబాన్నికి భరోసా ఇస్తే మేము కూడా సంతోషిస్తున్నామన్నారు ఏది ఏమైనా ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరం ఘటనకు పాల్పడిన వారిని కచ్చితంగా శిక్షించడం జరుగుతుందని వారి కుటుంబానికి భరోసా ఇస్తున్నామన్నారు చిన్నారి అస్పియా ఆత్మకు శాంతి కలిగేలా చర్యలు ఉంటాయని తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మదనపల్లె శాసనసభ్యులు సాజన్ భాష టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# గిరిధర్ రెడ్డి ఆగడాలను అరికట్టండి

**- ప్రభుత్వానికి బాధితురాలు గుర్రమ్మ విజ్ఞప్తి**



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** తమ పూర్వీకుల నుంచి ఆస్తిగా వచ్చిన ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్న గిరిధర్ రెడ్డి ఆగడాలను అరికట్టి,తమ ఆస్తిని తమకు దక్కేలా చేయాలని తిరుపతి అర్బన్ మండలం, మంగళం దళితవాడకు చెందిన గుర్రమ్మ అనే మహిళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ..తమ పూర్వీకుల వల్ల తమకు లభించిన స్థలంలో రేకులతో ఇల్లు కట్టుకుని ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్నామని అన్నారు.అయితే ఆ ఇంటి స్థలంపై కన్నేసిన తిరుపతికి చెందిన గిరిధర్ రెడ్డి..అతని మనుషులను తమ ఇంటి వద్దకు పంపి దౌర్జన్యం చేసి తమను అక్కడ నుంచి వెళ్లగొట్టేలా భయపెడుతున్నారని తెలిపారు.మంగళం గ్రామ కంఠంగా ఉన్న సర్వే నెంబర్ 15/22లో 2005 జూన్ నెలలో తన నాయనమ్మ ఎం.వెంకటమ్మ దాన సెటిల్మెంట్ ద్వారా తనకు ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. అప్పటినుంచి ఆ ఇంటిలో తాము కాపురం ఉంటూ,రోజువారి కూలి పనులు చేసుకుంటూ తమ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు.ఈ క్రమంలో గత సెప్టెంబర్ నెల 29వ తేదీ తాము కూలి పనికి వెళ్లి ఉన్న సమయంలో.. కొంతమంది దుండగులు జెసిబి సహాయంతో ఇంటిని కూలగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.తాము కాపురం ఉంటున్న ఇంటిని ఖాళీ చేసి బయటకు వెళ్లాలని,లేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని తిరుపతికి చెందిన గిరిధర్ రెడ్డి తమను తీవ్రస్థాయిలో భయపెట్టారని వాపోయారు. ఈ విషయంపై న్యాయం కోసం తాము అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు.ఓఎస్ నెంబర్ 104/24గా కోర్టులో కేసు కూడా ఇప్పటికీ నడుస్తోందన్నారు. ఇదిలా ఉండగా గత సెప్టెంబర్ నెల 29వ తేదీ తాము ఇంట్లో లేని సమయంలో ఇంటిని కూలగొట్టారనే విషయం తాము తెలుసుకుని అక్కడికి చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేయగా,తమపై గిరిధర్ రెడ్డి,ఆయన అనుచరులు దౌర్జన్యం చేశారని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా..వారు ఏ మాత్రం పట్టించుకోలేదని,దీంతో తాము మీడియాను ఆశ్రయించడం జరిగిందని వివరించారు.కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి..ఈ విషయంలో తమ కుటుంబానికి న్యాయం చేయాలని గుర్రమ్మ విజ్ఞప్తి చేశారు.

## బాల త్రిపురసుందరీ అలంకరణలో శ్రీ చెంగాళమ్మ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్నా దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు ఆలయమంతా భక్తుల రద్దీతో నిండి పోయింది. ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి సారధ్యం నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ని కోళ్ళమిట్ట ' రాఘవయ్య పేట 'రాజీవ్ నగర్ వాసులు అమ్మణ్ణికి సారెను సమర్పించారు. ముందుగా సూళ్లూరు లోని గంగామిట్ట వద్ద చెంగాళమ్మ చిత్రపటాన్ని ఉంచి మహిళలంతా సారెను అక్కడకు తీసుకు వచ్చి సహాయక కమిషనర్ చేతులు మీదుగా పూజలు చేయించారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళలు సారెను తలల పై పెట్టుకుని ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. సూళూరుపేట వాసులంతా కలిసి సారెను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మణ్ణికి సమర్పించడం జరిగింది. అనంతరం ఆలయ ఆవరణంలో దసరా సందర్భంగా అమ్మణ్ణికి శ్రీ బాల త్రిపురి సుందరీ అలంకారం చేసి భక్తులకు దర్శన భాగ్యము కల్పించారు. అలంకార ఉభయదాతలుగా చిట్టేటి పేరుమాలు దంపతులు సహకారాన్ని అందజేశారు. ఈ ఉత్సవాలలో తిరుమూరు సుదాకర్ రెడ్డి ' కిషోర్ మాజీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను కలిసిన జిల్లా బిజెపి అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో శ్రీవారిని దర్శించుకున్నారు. వారికి తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిసి దర్శనం ఏర్పాట్లను చేశారు.

## టీటీడీ డిగ్రీ కళాశాల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల(అటానమస్), శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల (అటానమస్), శ్రీవేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల(అటానమస్), ఎస్వీ ప్రాచ్య(ఓరియంటల్) కళాశాల, ఎస్వీ సంగీత నృత్య కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి గాను ఆయా కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది ఇందుకోసం విద్యార్థులు అక్టోబరు 7 నుంచి 9వ తేదీ వరకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్లు పొందిన వారికి హాస్టల్ వసతి, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లు ఉండవని ప్రకటించింది.

## అన్నపూర్ణ దేవి అలంకారణలో అమ్మవారు దర్శనం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** సకల ప్రాణకోటికి జీవనాధారము అన్నము, అందుకే అన్నము పరబ్రహ్మ స్వరూపం. ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో అమ్మవారికి పొంగలి నివేదన చేశారు. అమ్మవారిని సురభి గో సంరక్షణశాల చుట్టూ మూడు ప్రదక్షిణలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. లలిత సహస్ర నామం, కుంకుమ అర్చనలు, దర్బార్ సేవ నిర్వహించారు వచ్చిన భక్తులకు అన్నదానం తీర్థప్రసాదాలు అందించారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## రంగస్వామికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆంత్రోపాలజీ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బికే రంగస్వామికి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సీప్ స్టడీస్ విభాగానికి చెందిన ఆచార్య పద్మజ మార్గదర్శకత్వంలో "కల్చరల్ సిమిలారిటీస్ అండ్ కంపరేటివ్ స్టడీ ఆఫ్ శాక్రిడ్ కాంప్లెక్స్ తిరుమల తిరుపతి అండ్ ఆంగ్కోర్ వాట్ కంబోడియా" అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని వర్సిటీకి సమర్పించారు. ఇందుకుగా రంగస్వామికి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. రంగస్వామి పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధనా వ్యాసాలను ప్రచురించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## హెూం మంత్రి అనితను కలిసిన చౌడేపల్లి నాయకులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఈ మధ్య పుంగనూరులో ఆరేళ్ళ బాలిక కిడ్నాప్ చేసి హత్య చేసిన ఘటనలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి వర్యులు అనిత ను కలసిన పుంగనూరు నియోజక వర్గం, చౌడేపల్లి మండల తెలుగుదేశం నాయకులు చాల్లా రామచంద్రా రెడ్డి ఆద్వర్యం లో నాగ రాజ రెడ్డి, ఆవుల పవన్ కుమార్, బోజనాల రెడ్డి ప్రసాద్ కలిశారు.ఈ సందర్బంగా ఆవిడ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించడం జరిగింది.



## ప్రత్యేక అలంకరణలో మూలస్థానమ్మ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**



మండలంలోని ఇనాం కొత్తూరు పంచాయతీ జిటి కండ్రిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్న మూలస్థానమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మూలస్థానమ్మ ను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు మూలస్థానమ్మ ఆలయంలో విద్యుత్ అలంకరణతో ప్రత్యేక శోభను సంతరించుకుంది. బాటసారులకు విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అన్నదానం...



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఆదివారం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో వెలిసిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెంగాళమ్మ శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానం

**గూడూరు, మేజర్‌న్యూస్:**



సూళ్లూరుపేట శ్రీ మాతాపరమేశ్వరి చెంగాళమ్మ శరన్నవ రాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ తానాంకి నానాజీతో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నాయుడుపేట ఎఎంసి మాజీ ఛైర్మెన్ శిరసనంబేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, దేవాలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులే



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులేనని రిటైర్డ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో 1982-83 పూర్వ శిక్షణ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం,కార్వేటినగరం నందు ఆహ్లాదంగా జరిగినది. ఈ సమావేశంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ సురేసుబాబు దంపతులతో హాజరయ్యారు.అనాడు శిక్షణపొందిన 150 మందిలో.ఆనాటి జ్ఞాపకాలను ప్రతిఒక్కరూ గుర్తుచేసికొని ఆనందం పంచుకొనడం జరిగినది.ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, లెక్చరర్ సురేష్ బాబు దంపతులకు ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఇటీవల పదవీవిరమణ పొందిన దాదాపు 10 మందిని ఘనంగా సన్మాణించడం జరిగినది. శిక్షణలో చదువుతున్న విద్యార్థులు అధ్యాపకులు మృతి చెందడంతో వారికి రెండు నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణలో పొందిన వారందరూ అధ్యాపకులుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులే చంద్రశేఖర్, ఉమా శంకర్ శాంత కుమారి వివిధ జిల్లాల నుంచి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలి

### : సిఐ శిరీష దేవి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం దుకాణాలకు సంబంధించి ఆన్లైన్లో గాని ఆఫ్లైన్లో గాని ఈ నెల తొమ్మిది లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ శిరీష దేవి అన్నారు. కార్వేటి నగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 8 మద్యం దుకాణాలు మంజూరు అయింది అయితే. కార్వేటినగరం మండలం 3, ఎస్ఆర్ పురం మండలం2, వెదురు కుప్పం మండలం 2, పాలసముద్రం మండలం 1, దుకాణాలకు సంబంధించి రెండు లక్షల రూపాయలు డిపాజిట్ ఆన్లైన్ లో గాని, ఆఫ్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవచ్చు, తొమ్మిదో తేదీ సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 11వ తేదీ ఉదయం 8 గంటలకు చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ కళ్యాణ మండపంలో లాటరీ పద్ధతి ద్వారా తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మేజర్ పంచాయతీ రాజా బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద బెంగళూరుకు చెందిన హరి రాజు, విజయ్ కుమార్, నాగరాజు, మాధవరాజు, గోపిరాజు, రాజా ఆధ్వర్యంలో దాదాపు 600 మంది పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి..

**– ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ పులి డిమాండ్**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ పులి డిమాండ్ చేశారు. ఆదివారం నగరం లోని స్థానిక మిట్టూరు నందుగల సాది ఖానా మండపము నందు ముస్లిం ఐక్య వేదిక సమావేశం కార్యవర్గ సభ్యుల ఎంపిక రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ పులి, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ముస్లిం ఐక్యవేదిక నాయకులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు నియోజకవర్గానికి చెందిన ముస్లింలు పిసిఆర్ సర్కిల్ నందు గల స్థానిక గాంధీ విగ్రహం నుంచి షాది ఖానా కళ్యాణం మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ముస్లిం ఐక్యవేదికకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాఫర్ పులి మాట్లాడుతూ జాతీయ రాజకీయ పార్టీలు, రాష్ట్ర రాజకీయ పార్టీలు మైనారిటీలను ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వినియోగించుకుని వదిలేస్తున్నారని, జనాభా దామాషా మేరకు మైనారిటీలకు రాజకీయ పార్టీలలో గుర్తింపు లభించడం లేదని, జనాభాను 13 శాతం ఉన్న తమను నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి అయిందని ఇంకను మైనారిటీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం వెనుకబడిందని, ఇది ఇలానే కొనసాగితే రానున్న ఎన్నికలలో మైనారిటీలు నూతన పార్టీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనాయతుల్లా మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ఒక సీటికే పరిమితం కాగా, 2024 సార్వత్రిక ఎన్నికలలో 21 స్థానాల్లో పోటీ చేస్తే అన్ని స్థానాలను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. 20 శాతం ఉన్న కాపు సామాజిక వర్గం నేడు పోటీ చేసిన అన్ని స్థానాలు కైవసం చేసుకున్నప్పుడు, రాష్ట్రంలో 13 శాతం ఉన్న మైనారిటీలు నూతన పార్టీని ఏర్పాటుచేసిన, తమకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకు మద్దతు పలికితే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం అసాధ్యమేం కాదన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, ట్రెజరర్ సలావుద్దీన్, సెక్రటరీ సయ్యద్ నూర్, ఉపాధ్యక్షుడు బాజీ, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షౌకత్ బాయ్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ రషీద్, ప్రధాన కార్యదర్శి ఇనాయతుల్లా, ఉపాధ్యక్షుడు రషీద్, అలియాస్ బుచ్చిబాబు, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఖలీముల్ల, జీడీ నెల్లూరు నియోజకవర్గం అధ్యక్షుడు నవాజ్, పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షుడు ఫిరోజ్ పాల్గొన్నారు.

# పంచాయితీ వేలంపాట ద్వారా రూ.18.81లక్షలు ఆదాయం

**– జంతువధశాల వేలంపాట పై ఆక్షేపణ.... వాయిదా**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి పంచాయతీకి వేలంపాట ద్వారా 18.81 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రూప రామ్మూర్తి అధ్యక్షతన, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. చంద్రగిరి కి చెందిన పలువురు ఈ వేలం పాటలో పాల్గొన్నారు. చంద్రగిరి వారపు సంతకు చంద్రగిరి చెందిన షణ్ముగం రెడ్డి ఆరు నెలల కాల వ్యవధికి 14.61 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ప్రైవేట్ బస్టాండ్ 4.20 లక్షల రూపాయలకు చంద్రగిరి కి చెందిన వెంకటరెడ్డి అనే అతను ఆరు నెలల కాల వ్యవధితో దక్కించుకున్నారు. అలాగే జంతువధశాల వేలంపాట అనంతరం పలువురు అక్షేపణలు పనులు తెలపడంతో దానిని వాయిదా వేస్తున్నట్లు సర్పంచ్ రూప రామ్మూర్తి, ఈవో మహేశ్వరయ్య ప్రకటించారు. జంతువధశాలకు మరోసారి వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. దినసరి మార్కెట్, పంచాయతీ గదులకు వేలంపాట నిర్వహించలేదు. వేలం పాటలో ప్రజాప్రతినిధులు పాల్గొనకూడదని అధికారులు తెలుపడంతో పలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, వార్డు మెంబర్లు కోటీశ్వర్ రెడ్డి, గురునాథరెడ్డి, పలువురు పాటదారులు, చంద్రగిరి ప్రజలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ వారి ప్రారంభిక్ శిక్ష వర్గ్ ముగింపు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** నగరంలో ఉన్న లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో ఆర్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రారంభిక్ శిక్ష వర్గ్ శిక్షణ ముగింపు సమావేశంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ హరికృష్ణ మరియు జిల్లా అధ్యక్షులు త్యాగరాజన్ రవీంద్ర సూచనల మేరకు నిర్వహించబడినది. ఈ కార్యక్రమ క్రియాత్మక ప్రక్రియలో పాల్గొంటున్న రోశయ్య , ఖండకార్య వాహ, గోపాల్ పవన్,అరుణ్ కుమార్, బండి జగదీష్ శిక్షార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర కాలాంశం సమారోగ్ నకు రెడ్డప్ప ప్రత్యేక వక్తగా విచ్చేసి దేశం కోసం, ధర్మం కోసం పాటుపడాలని, అది మన యొక్క దినచర్యగా అలవాటు చేసుకోవాలని సూచిస్తూ, సనాతన ధర్మాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని, సనాతన ధర్మం యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. ప్రతి గ్రామస్థాయిలోనూ, వార్డు స్థాయిల వరకు ఈ శాఖను విస్తరింప జేయాలని సూచించారు. తద్వారా హైందవ సంస్కృతిని కాపాడగలమని, సనాతన ధర్మాన్ని రక్షించగలమని, మనమందరం ఐక్యంగా ఉండడంవల్ల మతమార్పిడులను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమమునకు నగరి నియోజకవర్గం నుండి మూడు రెవెన్యూ మండలాలు మరియు జీడీ నెల్లూరు నియోజకవర్గంలోని మూడు రెవెన్యూ మండలాలు, మొత్తం 6 మండలాల నుండి 52 మంది పిల్లలు, యువకులు హాజరయ్యి, ప్రారంభిక శిక్షావర్గ్ ను పూర్తి చేశారు. ఈ కార్యక్రమమునకు రామిశెట్టి రాజశేఖర్ యువరాజు శ్రీ రాజేందర్ చిరంజీవి మోహనయ్య శెట్టి రోహిత్ కుమార్ రాజు బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమల అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు రిటైర్డ్ ఉపాధ్యాయుడు వారి మనవడు శ్రావణ్ సాయి 13వ జన్మదిన సందర్భంగా వృద్ధుల మరియు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు పద్మలత ధన శేఖర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ మలయప్ప





(మొదటిపేజీ తరువాయి...)

ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

**ముత్యపుపందిరి వాహనం...**

జ్యోతిషశాస్త్రం చంద్రునికి ప్రతీకగా ముత్యాలను తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు ముక్కుపై, మెడలో ముత్యాల ఆభరణాలు ధరించినట్టు పురాణాల్లో ఉంది. ఆదిశేషుని పడగలను ముత్యాల గొడుగా పూనిన స్వామివారిని దర్శించినా, స్తోత్రం చేసినా సకల శుభాలు కలుగుతాయని పురాణ ప్రశస్తి. చల్లని ముత్యాలకింద నిలిచిన శ్రీనివాసుని దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూర్చుతుంది. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె. శ్యామలరావు అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## గంగమ్మ ఆలయానికి రెండు గొడుగులు వితరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి గ్రామదేవతగా భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీతాతయ్య పందిట గంగమ్మకు తిరుపతికి చెందిన వేలూరు కుసుమమ్మ వారి కుటుంబ సభ్యులు ఆదివారం వితరణ చేశారు. ఈ మేరకు తాతానగర్లోని వారి స్వగృహంలో గొడుగులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆలయంకు చేరుకుని ఆలయ ప్రదక్షిణ చేసి ఆలయ ఈవో ఏ.జయకుమార్ కు గొడుగులను అందజేశారు. రూ.20 వేల రూపాయలు విలువ చేసే ఈ రెండు గొడుగులను చెన్నైలో ప్రత్యేకంగా తయారు చేసించినట్లు దాత కుసుమమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు కల్యాణి, కుమారి, జానకి, అన్నపూర్ణమ్మ, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, కేఎన్. రాజా, చిత్రపు హనుమంతరావు, కస్పా పద్మనాభం, వాసు, రాజశేఖర్రెడ్డి, మోహన్రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, ధనంజయరెడ్డి, వెంకటాద్రి పాల్గొన్నారు.

## శ్రీఅన్నపూర్ణదేవిగా గంగమ్మ దర్శనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీతాతయ్య గుంట గంగమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయంలో అమ్మవారికి అభిషేకం, దేవి హెూమం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా రాత్రి ఆలయంలో అమ్మవారి ఊంజల్ సేవ వేడుకగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ.జయకుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తైక్వాండో పోటీలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని జిల్లాల స్పోర్ట్స్ అథారిటీ లను సందర్శించి క్రీడాకారులకు కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు కొత్త అకాడమీలు ఏర్పాటుకు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలకు కావలసిన నిధులను సమకూర్చడానికి కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి తైక్వాండోరాష్ట్ర పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. శాప్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రవి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారి జిల్లాకు విచ్చేసిన రవి నాయుడుకు తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆర్ శ్రీధర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పదవి అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని స్పోర్ట్స్ అథారిటీలు సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే క్రీడాకారులకు కావాల్సిన క్రీడా పరికరాలను పర్యవేక్షించి కొత్త అకాడమీలో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలకు కావలసిన నిధులను సమకూర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే జిల్లా క్రీడా ప్రాధికార సంస్థను ఒక మోడల్ తీర్చిదిద్దుతానన్నారు. తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ జిల్లాలని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎస్ డి వో సయ్యద్ సాహెబ్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, డీఈవో వి శేఖర్, డిప్యూటీ డిఇఓ బాలాజీ, అవినాష్ వివిధ జిల్లాల కోచ్ లు, పీఈటీలు, రెఫరీలు పాల్గొన్నారు.




## శ్రీవారి సింహ వాహన సేవలో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు







**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 3వ రోజైన ఆదివారం ఉదయం సింహ వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఆంధ్ర రాష్ట్రంతో పాటు, పంజాబ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్టాలకు చెందిన 20 కళా బృందాలలో 530మంది కళాకారులు వారి వారి కళారూపాలతో శ్రీవారిని సేవించుకున్నారు.చెన్నైకి చెందిన పద్మప్రియ, తిరుపతికి చెందిన హేమమాలిని బృందాలు ప్రదర్శించిన భరతనాట్యం, వివిధ వేషధారణలు, తమిళనాడుకు చెందిన సురేశ్ వైష్ణవ సుగుమాన్ బృందాలు ప్రదర్శించిన మోహిని అట్టం విశేషంగా ఆకట్టుకున్నది. బెంగళూరుకు చెందిన దివ్యశ్రీ బృందం ప్రదర్శించిన నరసింహ నమనం కళా ప్రదర్శన భాగవతంలోని నరసింహావతారాన్ని కనుల ముందు సాక్షాత్కరింపచేసినది. రాజమండ్రికి చెందిన ఉమారాణి బృందం ప్రదర్శించిన మయూరి నాగిని నృత్యం కనువిందు చేసింది. పంజాబ్ జానపద కళారూపమైన జూమర్ను పుష్కల బృందం ప్రదర్శించిన తీరు అబ్బుర పరిచింది. చెన్నైకి చెందిన ఉమామహేశ్వరి బృందం కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకున్నది. తిరుపతికి చెందిన డా. వంశీధర్ చెంచులక్ష్మి బృందం నరసింహమూర్తి, ప్రహ్లాదుల రూపాలతో అలరించారు.మధ్యప్రదేశ్ కు చెందిన కె.ఎస్.వర్మ చెలియ అనే జానపద కళారూపం ఆకట్టుకుంది. తమిళనాడుకు చెందిన మీనాక్షి బృందం కథక్ నృత్యంతో అలరించారు. అనకాపల్లికి చెందిన భాగ్యలక్ష్మి, శ్రీకాకుళంకు చెందిన కృష్ణవేణి, తిరుపతికి చెందిన డా. రేణుకాదేవి, గూడూరుకు చెందిన చంద్రకళ, తిరుమలకు చెందిన శ్రీనివాసులు, విశాఖపట్నంకు చెందిన తాతయ్యలు కోలాట నృత్యాలతో భక్తులను తన్మయ పరచారు.

### తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో

## అలరించిన శోభారాజు గానామృతం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయని, పద్మశ్రీ పురస్కార గ్రహీత శోభారాజు పదేళ్ళ క్రితం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గానామృతం చేశారు. మళ్ళీ పదేళ్ళ తర్వాత ఈ రోజు వారు, వారి శిష్యులు స్వామి వారిని భక్తితో స్తుతించారు. అన్నమాచార్య భావనా వాహిని శిష్యులు మానస్ పటేల్ – వినవమ్మా యశోద, శ్రీవాణి – ఆకటి వేళల, వాసంతి – గోవిందాశ్రిత, రన్విత – కొండా చూతము రారో, పద్మశ్రీ – చిత్తము కొలది అంటూ అలరించగా శోభారాజు గారితో సంయుక్తంగా, "గణరాజ, గుణరాజ, శిరుత నవ్వుల వాడే, వేడుకొందామా అంటూ ఉగ్రూతలూగిస్తూ, కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు" అని ఆ తిరుమల బ్రహ్మాండ నాయకునికి భక్తి గానామృతం చేశారు. వీరికి కీబోర్డు మీద రాజేశ్వరరావు మరియు తబలాపై అజయ్ వాయిద్య సహకారం అందించారు.





## ప్రజల క్షేమం కోసమే నవ చండీ యాగం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ప్రజల క్షేమం కోసమే నవ చండీయాగం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. ఆదివారం నగరంలోని స్థానిక సంతపేట వద్ద గల జిజేయం సుఖీభవ ఫంక్షన్ హాల్లో దసరా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రజల క్షేమాన్ని కోరుకుంటూ శ్రీ శ్రీ శ్రీ బాలకృష్ణ గురూజీ, వారి శిష్య బృందంచే 9రోజుల పాటు నిర్వహిస్తున్న నవచండీ యాగంలో భాగంగా నాల్గవరోజు శ్రీ బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారి పూజలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే చండీ హెూమంతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ పూజ కార్యక్రమంలో టిడిపి ఉమ్మడి పార్టీ ల నాయకులు చిత్తూరు నగర ప్రజలు తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేడుకగా స్నపన తిరుమంజనం

**తిరుమల మేజర్ న్యూస్:** కివి, పైనాపిల్, ముత్యాలు, తులసి, తామర పూలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి మూడు గంటల వరకు అర్చకస్వాములు వేద మంత్రోచ్చారణ మధ్య స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలు, తామరలతో వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, తేనె, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖ నిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు,





పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్లు పఠించారు. ఈ వేడుకలో తెల్ల ముత్యాలు, గోల్డ్ గ్రేప్స్, వట్టివేరు, కివి, పైనాపిల్, తులసి, తామర, పసుపు కొమ్ములు మాలలు, రోజ్ పెటల్స్, మల్టీకలర్ రోజ్ పెటల్స్ మాలలు, కిరీటాలు, తులసి దండలు స్వామి అమ్మవార్లకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావు దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.









# శ్రీవారి గరుడసేవకు విస్తృతమైన ఏర్పాట్లు : టీటీడీ ఈఓ

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీ సాయంత్రం శ్రీ మలయప్ప స్వామి విశేషమైన గరుడ వాహనంపై సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు విహరిస్తారని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఆదివారం సాయంత్రం ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ. దాదాపు 2 లక్షల మంది భక్తులు గ్యాలరీల్లో వేచి ఉంటారు. గరుడ సేవ దర్శనం కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, సౌత్ వెస్ట్ కార్నర్, గోవిందనిలయం నార్త్ వెస్ట్ గేట్, నార్త్ ఈస్ట్ గేట్ల ద్వారా దర్శనం కల్పిస్తాం. వారి సౌకర్యార్థం అన్ని పాయింట్ల వద్ద అవసరమైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు లగేజీని తీసుకెళ్లకుండా ఈ పాయింట్లలోకి ప్రవేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకలను అక్టోబరు 7వ తేదీ రాత్రి 9 గంటల నుండి అక్టోబరు 9వ తేదీ ఉదయం 6 గంటల వరకు రద్దు చేయడమైనది. భక్తుల భద్రత దృష్ట్యా తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రజారవాణాను వినియోగించుకోవాలని కోరారు. ఆర్‌టిసి బస్సుల్లో దాదాపు 3 వేల రౌండ్ ట్రిప్పుల ద్వారా దాదాపు 3 లక్షల మందిని తరలించేందుకు చర్యలు తీసుకున్నాం. తిరుపతి, కడప, చిత్తూరు, శ్రీకాళహస్తి రూట్లలో కూడా పార్కింగ్ స్థలాల నుంచి తిరుమలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించడానికి మేము క్యూఆర్ కోడ్‌లను కూడా



అందిస్తున్నాం. తిరుమలలోని బాలాజీనగర్, కౌస్తుభం ఎదురుగా, రాంభాగీచా బస్టాండ్, ముళ్లగుంట ప్రాంతాల్లో దాదాపు 25 చోట్ల 9 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ ఏర్పాట్లు చేశాం. తిరుపతిలోని అలిపిరి పాత చెక్‌పాయింట్ వద్ద రెండు వేల ద్విచక్ర వాహనాలు, వినాయకనగర్ క్వార్టర్స్, నెహ్రూ మున్సిపల్ పార్కు, భారతీయ విద్యాభవన్, దేవలోక్, అదనంగా శ్రీవారి మెట్టు వద్ద నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి. భక్తులకు వైద్య సేవల కోసం మాడ వీధుల్లో నాలుగు మూలల్లో మొబైల్ క్లినిక్‌లు, 12 అంబులెన్స్‌లు, వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేశాం. గరుడసేవలో వాహనసేవను వీక్షించేందుకు మాడవీధులు, భక్తులతో రద్దీగా ఉండే మ్యూజియం, వరాహస్వామి విశ్రాంతి భవనం, అన్నదానం కాంప్లెక్స్, రంభగీచ విశ్రాంతి భవనం, ఫిల్టర్ హౌస్ తదితర ప్రాంతాల్లో 28 భారీ హెచ్‌డి డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేశాం. గరుడ సేవను పర్యవేక్షించేందుకు 1250 మంది టీటీడీ నిఘా మరియు భద్రతా సిబ్బంది, 5 వేల మంది పోలీసులతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్ బృందాలను కూడా ఏర్పాటు చేశాం. అన్నప్రసాదం, తాగు నీరు విస్తృతంగా ఏర్పాటు చేశాం. శ్రీవారి సేవకులు అన్ని గ్యాలరీలు మరియు వెలుపలి ప్రదేశాలలో భక్తులకు సేవలు అందిస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల నడక మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు-2024 నిర్వహణలో భాగంగా స్పెషల్ పార్టీ పోలీస్ వారు కూంబింగ్ నిర్వహిస్తుండగా అలిపిరి- తిరుమల మెట్ల మార్గంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి సమీపంలో సుమారు 50-55 సంవత్సరాల మధ్య వయసు గల కుళ్లిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న గుర్తు తెలియని మగ వ్యక్తి శవం స్పెషల్ పార్టీ పోలీస్ వారు ఈ నెల 4వ తేదీ సాయంత్రం గుర్తించారు. ఈ విషయంపై వెంటనే తిరుమల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు పరచి దర్యాప్తు చేపట్టారు. గుర్తుతెలియని వ్యక్తి 15 రోజుల క్రితం మృతిచెందినట్లు తెలుస్తున్నది. శరీరంపై ఎటువంటి గాయాల లేవు. మృతికి గల కారణాలు పోస్ట్ మార్టం రిపోర్ట్ పెండింగ్‌లో ఉంది. కాగా అదేరోజు స్పెషల్ పార్టీ పోలీస్‌లు వ్యక్తి మృతదేహం ఉన్న చూటనుంచి సుమారు 70 మీటర్ల పడమర దిశలో ఎదో జంతువు ఒక్క రోజు క్రితం వేటాడి తిని వదిలేసినట్లుగా, తాజా స్థితిలో ఉన్న జింక కళేబరాన్ని కూడా గుర్తించారు. జింక కళేబరానికి సుమారు 50 మీటర్ల దూరంలో 4 జతల చెప్పులు, తాగి పారేసిన ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ ఉన్నాయి. అయితే పోలీసులు జరిపిన దర్యాప్తులో మనిషి శవానికి, జింక కళేబరానికి, చెప్పులకి ఎటువంటి సంబంధం లేదని తేలింది. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ విషయంగా సోషల్ మీడియాలో భక్తులను, ప్రజలను భయపెట్టేవిధంగా వచ్చే వదంతులను నమ్మవద్దు అని తిరుపతి జిల్లా పోలీస్‌లు విజ్ఞప్తి చేస్తున్నారు. తిరుపతి నుండి తిరుమలకి వచ్చే రెండు మెట్ల మార్గాలలో అటవీ శాఖ, టీటీడీ, పోలీస్ శాఖ వారు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల నుండి డబ్బులు వసూళ్లు!

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రాహుకేతు మండపాలలో వసూళ్ల కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దేవస్థానం టెండర్లు వేలం పాటలలో మితిమీరిన రాజకీయ జోక్యం కొనసాగుతున్నది. వైసిపి ప్రభుత్వంలో శ్రీకాళహస్తీశ్వరాలయం భ్రష్టు పట్టిందని అందరూ విమర్శించారు. ఆరోపణలు చేశారు. తాము అధికారంలోకి వస్తే ప్రక్షాళన చేస్తాం. మార్పులు తెస్తాం. అవినీతిని అంతం చేస్తాం అని ప్రతిపక్ష నాయకులు పగల్పాలు పలికారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటలను పూర్తిగా మర్చి పోయినట్లున్నారు. ఆలయంలో అయినా కార్యాలయంలో అయినా ఫలాన చోట డ్యూటీ కావాలంటే సమర్పించుకోవాల్సిందే. ఇది బహిరం గ రహస్యం. సమర్పించుకున్న వారు ఆ రోజు నుంచే భక్తులు నుంచి వసూలు చేయడం ప్రారంభిస్తారు. గత ప్రభుత్వ సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. కొందరు అతిగా ప్రవర్తించి భక్తులకు మనస్థాపం కలిగిస్తున్నారు. మనస్తాపం కలిగినా చాలా మంది భక్తులు దేవుడు చూసుకుంటాడులే అని వెళ్ళిపోతున్నారు. కొందరు మాత్రమే ఫిర్యాదు చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇటీవల 1500 రాహు కేతు మండపంలో పూజారి బలవంతంగా వసూలు చేస్తున్నారని హైదరాబాద్‌కు చెందిన వేద పండితుడు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాహు కేతు మండపాలల్లో బలవంతపు వసూళ్లు జరుగుతూనే ఉన్నాయి. బహిరంగంగా మైక్ లో చెబుతున్నారు. పూజలు అయిపోయిన తర్వాత భక్తులు తిరిగి వెళ్లే దారిలో కుర్చీలు వేసుకుని కూర్చుని మరీ వసూలు చేస్తున్నారు. ఆలయంలో వినాయకుడి గుడి నుంచి దక్షిణా మూర్తి వరకు వసూళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో కింది స్థాయి సిబ్బంది నుంచి అధికారులు వరకు అందరికీ భాగాలు వెళుతున్నాయనే ప్రచారం ఉంది. కొందరు ప్రధాన అర్చకులకు కూడా భాగాలు చెల్లించాల్సిందే. బలవంతపు వసూళ్లు వలన ఆలయానికి చెడ్డపేరు వస్తున్నా అటు అధికారులు. అధికార పార్టీ నాయకులు పెద్దగా స్పందించడం లేదు. అవినీతి అక్రమాలు ఆరోపణలపై హడావుడి ఒకటి రెండు రోజులే. తిరిగి యథా ప్రకారం వసూళ్లు జరుగుతూనే ఉంటాయి. రాహు కేతు పూజలు వల్ల జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం అవినీతిలో కూడా అంతే గుర్తింపు పొందడం విచారకరం. ప్రతిరోజూ లక్షలు రూపాయలు వసూలు జరుగుతూ ఉండటంతో ఆలయానికి అధికారులుగా రావడానికి ఎక్కువ మంది పోటీ పడుతూ ఉంటారు. ఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్ర శేఖర్ ఆజాద్ మార్పు తీసుకురావడానికి కొంత వరకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకరిద్దరు సస్పెండ్ అవుతున్నా సిబ్బందిలో మాత్రం మార్పు రావడం లేదు. ప్రాధాన్యత లేని ఆలయాలకు బదిలీ చేయడం, అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అందువల్ల సస్పెన్షన్ అయినా సాదా సీదాగా తీసుకుంటున్నారు. వెంటనే ఈవో వసూళ్ల కార్యక్రమాలు లేకుండా భక్తులకు అన్ని రకాలు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.



## అన్నపూర్ణాదేవి అలంకారంలో చాముండేశ్వరి దర్శనం

**- అమ్మవారిని దర్శించుకున్న డాలర్ దివాకర్ రెడ్డి, జి నరసింహ యాదవ్**
**- భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసిన డాలర్ దివాకర్ దంపతులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తుమ్మలగుంట క్రాస్ రోడ్డులోని శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు హెూమము నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు, తుడా మాజీ చైర్మన్ జి.నరసింహ యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలకు ఉభయదారులుగా గజేంద్రబాబు, సుధాకర్, నరేష్ బాబు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి దంపతులు, నరసింహ యాదవ్ భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి, ఆర్ పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి జాతీయ సేవా అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిన్న బజార్ వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సి భారతికి జాతీయ సేవా అవార్డు లభించింది. ఉపాధ్యాయునిగా ఇటివిద్యలోనూ, అటు ఎన్సిసి లోను పిల్లలకు విజ్ఞానంతో పాటు క్రమశిక్షణతో భావి భారత పౌరులుగా అందించేందుకు ఆమె చేస్తున్న కృషిని గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఆమెకు అవార్డును ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన అకాడమీ ఎనిమిదోవ దక్షిణాది రాష్ట్రాల సమావేశంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లమల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఆమెకు అవార్డును ప్రధానం చేశారు. ఆమెకి అవార్డు రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.




## శ్రీవారి ఆలయ సిబ్బందికి వస్త్రాలు పంపిణీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న వాహనం బేరర్లు, మేళం సిబ్బంది, శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహించే పారిశుద్ధ్య సిబ్బందికి ఆదివారం సేలంకు చెందిన మెక్కినేశ్వరి టెక్స్టైల్స్ అధినేత తంగదొరై దంపతులు వస్త్రాలను బహుమానంగా అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి చేతులమీదుగా వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా దాతలకు స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని అదనపు ఈఓ ఆకాంక్షించారు.



## అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ శ్రీ తాళమ్మ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ శివారులో వెలసి ఉన్న పట్టణ గ్రామదేవత శ్రీ శ్రీ తాళమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు శ్రీ శ్రీ తాళమ్మ దర్శనమిచ్చింది. గూడూరు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి, పొంగళ్ళు పెట్టి ప్రసాదాల అందించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన తాళమ్మ అమ్మవారి పూజా కార్యక్రమానికి దాతలుగా అనేం మురళి, సుమతీ దంపతులు వ్యవహరించారు. ఆలయ కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్, కమిటీ నిర్వాహకులు పెద్దలు పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజారి అందించిన తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు.



# కలెక్టర్ గారు తొట్టంబేడు మండలం పేద మహిళల పొదుపు సొమ్ము రికవరీ చేయాలి

**- వెలుగు అవినీతిపై గ్రామాల్లో విచారణ జరపాలి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో నిరుపేద మహిళలు డ్వాక్రా రుణాలను వెలుగు అధికారులు, సంఘ మిత్రాలు. సీ.సీలు. బ్యాంకు మిత్రాలు కలిసి ఇష్టానుసారంగా ప్రభుత్వ ధనాన్ని నిరుపేద మహిళలకు చేరనివ్వకుండా కొందరు అధికారులకు లంచాలు ఇచ్చుకుంటూ నిరుపేద మహిళలు కడుపు కొడుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తొట్టంబేడు మండలం వెలుగు కార్యాలయంలో జరిగే అవినీతిపై విచారణ జరపాలని కోరుతున్నారు. తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామంలో 1 కోటి 83 లక్షలు రూపాయలు అవినీతి జరిగిందని ఈ మధ్యకాలంలో పలు వార్తా పత్రికలలో వరస కథనాలు ప్రచురించారు. అయితే దీనికి స్పందించిన జిల్లా అధికారులు విచారణ తూతూ మంత్రంగా చేసి అవినీతి జరిగిందని ప్రభుత్వ ధనాన్ని 50 లక్షలు రికవరీ చేసారు. అయితే ఇంకా 1 కోటి రూపాయలు పైనే రికవరీ చేయాల్సి ఉన్నది. అధికారులు అరాకొరగా రికవరీ చేయడంలో ఆంతర్యం ఏమిటని డ్వాక్రా మహిళలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు అడ్డగోలుగా దోచుకున్న ప్రభుత్వ ధనాన్ని నిరుపేద మహిళలకు తక్షణమే చెల్లించాలని పలువురు కోరుతున్నారు. రికవరీ నుండి తప్పించుకోవడానికి సంఘ మిత్రలు అధికారులకు ముడుపులు అందించినట్లు సమాచారం. ఈ కుంభకోణంలో బ్యాంకు అధికారులు హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలో ప్రతి పంచాయతీలో సంఘ మిత్రాలు. వెలుగు సిబ్బంది. బ్యాంకు సిబ్బంది. నిరుపేద మహిళలు పొదుపు సొమ్మును లక్షల రూపాయలు దిగమిగినట్లు తెలుస్తుంది. తిరుపతి జిల్లా కలెక్టర్. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పందించి నిరుపేద మహిళ సొమ్ము స్వాహా చేసిన వారిపై కేసులు నమోదు చేసి మహిళలకు తిరిగి సొమ్ము చెల్లించాలని మహిళలు కోరుతున్నారు.



# మెడిప్లస్ రక్త నిధిని ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన మెడిప్లస్ రక్త నిధిని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఆదివారం ఉదయం జాంద్ర వీధిలో ఏర్పాటు చేసిన మెడి ప్లస్ బ్లడ్ బ్యాంక్ ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు ప్రజలకు,చుట్టుపక్కల వారికి ఇదొక వరమని పేర్కొన్నారు. అత్యాధినిక టెక్నాలజీతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. బ్లడ్ కావాలంటే నెల్లూరు కి వెళ్లి తెచ్చుకోవాలి, కానీ ఈ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం వలన అందుబాటులోనే దొరుకుంతుందన్నారు. దాతల నుంచి బ్లడ్ సేకరించి పరీక్షలు చేసి, నిల్వ చేసి అవసరమైన వారికి సరిపడే బ్లడ్ గ్రూప్ ను అందిస్తారన్నారు. సుమారు కోటి రూపాయిల పరికరాలతో ఇక్కడ బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషం విశేషమన్నారు. పేదలకు అందుబాటులో ఉండేలా ఈ యాజమాన్యం సహకరించాలని కోరారు. పేదలు ఎవరైనా బ్లడ్ కావాలంటే ఇక్కడకి వచ్చి తీసుకోవచ్చన్నారు. ప్లేట్ లెట్స్ కౌంట్ తగ్గి పోవడం వలన చాలా మంది చాలా రకాలుగా బాధలు పడుతున్నారని అలాంటి వారికి కూడ ఇక్కడ ప్లేట్‌లెట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవవసర సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడేవారినికపై ఆ బాధలు తప్పాయన్నారు. మన గూడూరు లోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన యాజమాన్యం మల్లికార్జున్ రెడ్డి, జగన్, సురేష్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపారు. నియోజకవర్గంలో పేదలు ఎక్కువమంది ఉంటారని అటువంటి వారు వస్తే వారికి ఉచితంగా బ్లడ్ అందించాలని కోరారు. ఈ సంస్థ బాగా అభివృద్ధి చెంది పేదలకు సహాయం పడాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో పులిమి క్షనివాసులు నెలబల్లి భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఎల్‌వి రమణబాబు, నార గోపాల్, వాటంబేటి శివకుమార్, చంద్రనీల్, డాక్టర్ రమణయ్య, డాక్టర్ మైథిలి, మునిగిరీష్, ప్రభాస్, రాజేంద్రప్రసాద్, సుధాకర్ తెలుగుదేశం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.






## చిన్నారిని హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** పుంగనూరులో మైనార్టీ బాలికను చంపి ట్యాంకర్ లో వేసినందుకు వారి తల్లిదండ్రులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి చంపిన వారిని కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ న్యాయ శాఖ ఎన్ ఎండి ఫారుక్, మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ భాషా, ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షుబ్లి వారికి పూర్తిగా అండ ఉంటామని తెలిపారు. పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా బాబు, రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు జగన్మోహన్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా కూడా పాల్గొని వారికి ఓదార్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాలిక తండ్రికి ఫోన్ చేసి అన్ని విధాల ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించి నిందితులను కఠినంగా శిక్షిస్తామని చెప్పినట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో కుప్పం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్, మైనార్టీ సీనియర్ నాయకులు అన్సర్, సర్దార్ ఫైరోస్ రాయచోటి టిడిపి నాయకులు సారథి రాజు సురేష్ రెడ్డి మహమ్మద్ అలీ ఎం జయరాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అన్నపూర్ణాదేవి అవతారంలో గ్రామ దేవత

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారం ఆలయం, డైట్ సమీపంలో ఉన్న అంకాల పరమేశ్వరి ఆలయం, స్కంద పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డిఎం పురం పంచాయతీ పాత దేరాకండిగా గ్రామం వద్ద వెలిసిన నేనేరమ్మ ఆలయంలో, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయాల్లో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నపూర్ణాదేవి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించినారు. ఉభయ దాతలుగా స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, గిరిజారాణి మురుగేష్, హరి రాజు, పోలీస్ శాఖ సిబ్బంది ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రసాద్, చంద్రశేఖర్ పిళ్ళై, మంజునాథ్ వర్మ, జగదీష్, ఆనంద్, బాలు స్వామి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గాయత్రీ మాత అలంకారంలో చౌడేశ్వరి దేవి



**పుంగనూరు. మేజర్ న్యూస్:** సకల ప్రపంచాన్నే కాపాడే శ్రీ గాయత్రీ మాత అవతారంలో పుంగనూరు చదళ్లలోని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు ఆదివారం భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలోని మూల విరాట్ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఉదయం నుంచి పలు సుగంధద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారుఫల పుష్ప నైవేద్యాల అనంతరం శ్రీ గాయత్రీ మాతగా అమ్మవారిని అలంకరించారు. శ్రీ గాయత్రీదేవి రూపంలోని శ్రీ చౌడేశ్వరి దేవికి ఆలయ ధర్మకర్త శ్రీ వేణుగోపాల్ రెడ్డి, శిరీష దంపతులు వారి కుటుంబ సభ్యులచే వైభవంగా పూజ హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు. సకల పాప హరిణి, సకల దారిద్ర నివారిణి శ్రీ గాయత్రీ దేవి పూజా కార్యక్రమంలో పుంగనూరు పరిసర ప్రాంతాలకు చెందిన వందలాదిమంది భక్తులు పాల్గొని తరించారు. శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి దేవి రూపాన్ని దర్శించి స్మరించి తపించి పూజించి భక్తులు తన్మయం చెందారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలలో శ్రీ గాయత్రీ దేవి మాత దర్శనానికి వచ్చిన వేలాది మంది భక్తులకు ఆలయ ధర్మకర్త ఎన్ వేణుగోపాల్ రెడ్డి దంపతుల చే నిర్వహించిన శ్రీ గాయత్రీ మాత అన్న ప్రసాద వితరణ నుభక్తులు కు కల్పించారు. ఈరోజు సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా జబర్దస్త్ టీం కెవ్వు కార్తిక్, వినోదిని ,గడ్డం నవీన్ వారిచే వినోద ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలోఎన్.వి.ఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి వారి బృందం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ అవతారంలో అమ్మవారు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం చిందేపల్లి శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో నాలుగవ రోజు ఆదివారం అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆ ప్రాంత ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పార్వతి సిద్దేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు పార్వతి దేవి వివిధ రూపాలలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. కావున భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరారు.

## లలితా త్రిపుర సుందర దేవి అలంకారంలో ఆనందవల్లి

**ఏర్పేడు మేజర్ న్యూస్:** మండలంలో ప్రసిద్ధిగాంచిన గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఆనందవల్లి అమ్మవారు భక్తులకు దర్శనం భాగ్యం ఇచ్చారు. ఆలయ ఈవో రామచంద్ర రెడ్డి, మాజీ చైర్మన్ బత్తల గిరిబాబు నాయుడుల ఆధ్వర్యంలో దేవి నవరాత్రి మహెూత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఏర్పేడు మండల టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు పేరం ధనంజయలు నాయుడు కార్యక్రమంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బత్తల గిరిబాబు నాయుడు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రు.5,116 రూపాయలను పేరం ధనుంజయలు నాయుడు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాలుని అదృశ్యం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం బలిజపల్లి హరిజనవాడకు చెందిన కే వంశీ కనబడుటలేదని తల్లిదండ్రులు ఆదివారం వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెదురుకుప్పం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. తన కుమారుడు తల్లిదండ్రులపై అలిగి వెళ్లిపోయినట్లు చెప్పారు. ఆచూకీ తెలిసిన వారు వెదురుకుప్పం ఎస్సై కు సమాచారం అందించాలని కోరారు

## రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన 28 వాహనాలకు జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా రోడ్ల పై ఎక్కడ అంటే అక్కడ పార్క్ చేసి వెళ్లిపోయిన వాహనాలు, కొన్ని రోజులుగా పార్క్ చేసిన 28 వాహనాలను గుర్తించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు తిరుమల ట్రాఫిక్ సిఐ హరి ప్రసాద్ తమ సిబ్బందితో బీడీటీంల ద్వారా ఈ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయించి, వాటిని వేరే ప్రాంతాలకు తరలించారు. ఈ వాహనాలపై ఒక్కొక్కరికి రూ. 1,279ల చొప్పున మొత్తం రూ. 35,560 వరకు జరిమానా విధించడం జరిగింది. భక్తులు ఎవరైనా దయచేసి పార్కింగ్ ప్రాంతాల్లో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.





### హెూం మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రుల దృష్టికి

# కుప్పం మైనార్టీల సమస్యలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం మైనార్టీల సమస్యలను ఆదివారం హెూం మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రుల దృష్టికి కుప్పం నియోజవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్, ఫైరోజ్ లు తీసుకెళ్ళారు. చిన్నారి మృతి పట్ల వారి కుటుంబీకులను



పరామర్శించేందుకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పుంగనూరుకు విచ్చేశారు. పలువురు పార్టీ నేతలతో కలిసి ఆదివారం చిన్నారి కుటుంబ సభ్యులను మంత్రులు పరామర్శించారు. ఈ సంధర్భంగా హెూం మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రులకు కుప్పం నియోజవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్, ఫైరోజ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ మైనార్టీ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తాంమని మంత్రులు హామీ ఇవ్వడం జరిగిందని జాకీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహ్మద్ షాజహాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో భూ సమస్యలు గుర్తిస్తాం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా జనరల్ బాడీ సమావేశం గూడూరులో రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్ లో నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో గ్రామాల వారిగా భూ సమస్యలు గుర్తించి అధికారులకు రాజకీయ నాయకులుకు తెలిపి పరిష్కారానికి కృషి చేస్తామని సిపిఐ నేత ఎం శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి భూమి దక్కినప్పుడే పేదరికం అనేది నిర్మూలించబడుతుందని అందువల్ల దున్నేవానికి భూమి కావాలనే నినాదాన్ని ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐతో కలిసి ఉద్యమాలు నిర్వహించింది 1970 సంవత్సరంలో దేశవ్యాప్తంగా భూ ఆక్రమణ పోరాటాలకు పిలుపునివ్వడం. ప్రత్యక్ష భూ పోరాటాలకు వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునివ్వడం జరిగిందన్నారు. 1973 సంవత్సరంలో భూ సంస్కరణ ల చట్టాన్ని ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. అయినా ఆనాటి నుండి నేటికి వ్యవసాయ కార్మిక సంఘం తన భూ ఉద్యమాలను కొనసాగిస్తూ లక్షలాది ఎకరాలను రాష్ట్రవ్యాప్తంగా పంచి పెట్టడం పేదలకు పంచి పెట్టడం జరిగింది అన్నారు వ్యవసాయ కార్మికులు చట్టం ఉపాధి హామీ చట్టం కోసం సాగు భూములు ఇళ్ల స్థలాలు పక్క ఇల్లు రేషన్ కార్డులు పెన్షన్లు తదితర సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం రాజీలేని పోరాటాలు చేసి నిరుపేదలకు పంచిపెట్టడం జరిగిందని అన్నారు. తిరుపతి జిల్లాలో అనేక గ్రామాలలో ప్రభుత్వ భూములను అర్హులైన వారికి సాగు భూములు ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాలు కొనసాగించేందుకు 20 24 అక్టోబర్ 8వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సంఘం తిరుపతి జిల్లా జనరల్ బాడీ సమావేశమును వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శేఖర్ కామ్రేడ్ కోటేశ్వరరావు పాల్గొంటున్నారని తెలిపారు.

## చక్రాల ఉషకి తెలుగుదేశం పార్టీలో ఆహ్వానం లేదు

**– పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీని వదిలి వైసిపి పార్టీలోకి వెళ్లిన చక్రాల ఉష తెలుగుదేశం నాయకులని కలవడం సరైనది కాదని. ఆమెకి స్థాయి అర్హత లేదని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ మహిళా నాయకురాలు చక్రాల ఉష విజయవాడ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి లోకేష్ బాబును, రాష్ట్ర అధ్యక్షులు అచ్చయ్య నాయుడును కలిసి పార్టీలో చేరినట్లు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకోవడం సరైన కాదని. ఆదివారం పట్టణం టిడిపి పార్టీ కార్యాలయంలో మహిళా కార్యకర్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లి లాంటి పార్టీ టిడిపి పార్టీని బొజ్జల కుటుంబాన్ని విమర్శించే అర్హత ఆ మహిళకు లేదని ప్యాకేజీ తీసుకొని వైసీపీ పార్టీలో చేరిన మహిళ నేడు టిడిపిలో చేరుతున్నట్లు ప్రచారం చేసుకోవడం హాస్య స్పందన అని తెలిపారు. నీ అంత పాలన సాగుతుందని బొజ్జల కుటుంబాన్ని, టిడిపి పార్టీని విమర్శించి, లక్షలు రూపాయలు తీసుకొని ఎన్నికలు ముందు వైకాపా ప్రతిపక్ష పార్టీనీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని పక్కన ఐదు మంది లేకున్నా ఆర్భాటాలు చూపించి పార్టీలో చేరిన ఆ మహిళ నేడు లోకేష్ బాబు, అచ్చం నాయుడు సమక్షంలో పార్టీలో చేరానని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మాజీ ఆలయ బోర్డు సభ్యులు, కాసరం రమేష్, రేణుకా దేవి, సుమతి, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, బీసీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు పోలూరి శ్రీనివాసులు రెడ్డి, ఆర్ముగం, మునిరాజ యాదవ్, గోపి, బాలాజీ, చంద్రకళ, మంజుల, గజలక్ష్మి, సుజాత, మల్లేశ్వరి, మాజీ కౌన్సిలర్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.





### బాల త్రిపుర సుందరి అలంకరణలో

# చెంగాలమ్మ దర్శనం

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** పట్టణంలో కాలంగి నది ఒడ్డున వెలసిఉన్న తెలుగు తమిళ ఆరాధ్య దైవం భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి భక్తుల కొంగుబంగారం దక్షిణ ముఖ కాళీ శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆదివారం అమ్మవారు భక్తులకు శ్రీ బాల త్రిపుర సుందరి అలంకారంతో దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక అభిషేకం విశేషమైన పుష్ప అలంకరణ మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు మధ్యాహ్నం సూళ్లూరుపేట పట్టణానికి చెందిన చిట్టేటి పెరుమాళ్ళు గోవిందమ్మ దంపతులు చండీయాగానికి ఉభయకర్తలుగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని కోళ్ళమిట్ట, రాఘవయ్య పేట, రాజీవ్ నగర్, ఇసుక మిట్ట ,రైల్వే గేటు, హనుమాన్ వీధిలో నుండి అంగరంగ వైభవంగా సారె కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అమ్మవారికి విశేష పుష్పాలతో శ్రీ బాలా త్రిపుర సుందరిగా అలంకారం చేశారు అలంకారానికి ఉభయకర్తలగా శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవి సన్నారెడ్డి శ్రీమతి మమత దంపతులు వ్యవహరించారు అనంతరం దంపతులిద్దరకు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి కి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ సహాయ కమిషనర్ ప్రసన్న లక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సులూరుపేట పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉభయకర్తలు పాల్గొన్నారు.

# అస్పియా దారుణ హత్య..

**- ఊపిరాడకుండా నోరు, ముక్కు అదిమి చంపేసిన మహిళ..**

**- ఆర్థిక లావాదేవీలే హత్యకుకారణం.. ఎస్పీ మణికంఠ చందోలు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** గత నెల 29వ తేదీ సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారిని కిడ్నాప్ చేసి హత్య చేసిన సంగతి పాటుకులకు విధితమే. ఈ కేసు విషయమై ఎస్పీ మణికంఠ చందోల మాట్లాడుతూ చిన్నారి తండ్రి చాలా మందికి వడ్డీలకు డబ్బులు ఇస్తుండేవాడు. ఈ క్రమంలోనే ఇంటి పరిసర ప్రాంతంలో ఉన్న ఒక మైనార్టీ మహిళకు మూడు లక్షల అరవై వేల రూపాయలను అప్పు ఇచ్చాడు. అప్పు సరిగా కట్టకపోవడంతో ఆమెను చిన్నారి తండ్రి దుర్భాషలాడాడు. ఈ కక్ష మనసులో పెట్టుకున్న ఆమె 29వ తేదీ చిన్నారి ముగ్గురు పిల్లలతో ఆడుకుంటుండగా ఆమె బుర్కా వేసుకుని చిన్నారి దగ్గరకు వచ్చి చాక్లెట్ ఇచ్చింది. మా ఇంట్లో ఇంకా చాలా చాక్లెట్లు ఉన్నాయి ఇస్తాను రా తీసుకొని వెళ్ళింది. తరువాత దాదాపుగా 17 సంవత్సరాల వయసుగల వరుసకు తమ్ముడైన అబ్బాయితో ద్విచక్ర వాహనం తీసుకుని ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న తన తల్లి ఇంటి దగ్గరకు తీసుకుని వెళ్ళింది. అబ్బాయిని ఇంటి బయట ఉంచింది. తరువాత పాపతో కొంతసేపు మాట్లాడి అన్నం తినిపించి శ్వాస ఆడకుండా నోరు ముక్కు మూసి వేయడంతో చిన్నారి చనిపోయింది. చిన్నారిని భుజం మీద వేసుకొని తరువాత అబ్బాయితో బండిలో తీసుకొని సమ్మర్ స్టోరీస్ కట్టమీదకి ఎక్కి స్టోరేజ్ లోపల బండరాల్లో కిందకి దిగి ఒకరు కాళ్లు, మరొకరు చేతులు పట్టుకుని దూరంగా విసిరేసారు. తరువాత రెండవ తేదీ పాప సమ్మర్ స్టోరేజ్‌లో శవమైతేలింది. నలుగురు డాక్టర్ల బృందం పోస్టుమార్టం నిర్వహించారు. చిన్నారి పోస్టుమార్టం రిపోర్టులో ఎటువంటి గాయాలు లేవన్నారు. సెక్సువల్ అరాచ్మెంట్స్ చేయలేదన్నారు. పాప మిస్ అయిన రోజే చనిపోయిందని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే ముగ్గురు అదుపులోకి తీసుకున్నామని వీరిని కోర్టులో హాజరు పలుస్తామని తెలిపారు.

# వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవం

**- సింహ వాహనంపై యోగా నరసింహుడు..**

**- భక్తులకు కనువిందు చేసిన శ్రీవారి ఊంజల సేవ**



తిరుపతి రూరల్, మేజర్ న్యూస్: "తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజైన ఆదివారం ఉదయం స్వామి వారు యోగ నరసింహుని అవతారంలో సింహ వాహనాన్ని అధిరోహించి భక్తులను ఆశీర్వదించారు. స్వామి వారి గర్భాలయంలోని మూలమూర్తికి ప్రతి రోజు ఉదయం సుప్రభాతం, తోమాల, అర్చన, పంచాంగ శ్రవణం వంటి దైనందిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వాహన మండపంలోని ఉత్సవ మూర్తిని యోగ నరసింహుని అవతారంలో ముస్తాబు చేసి సింహ వాహనంపై కొలువు దీర్చారు. ఆ తర్వాత వేద పండితుల మంత్రాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్యన సింహ వాహన సేవ ముందుకు కదిలింది. స్వామి వారి వాహన సేవలు సాగే వీధుల్లో హారతి కేంద్రాలను ఏర్పాటు చేయగా గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని హారతులు అందించారు. సింహ వాహన సేవకు తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు, పాడిపేట, ముండ్లపూడి పంచాయతీల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సారెను సమర్పించారు. సారె తీసుకువచ్చిన భక్తులకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**ముత్యపు పందిరిలో మూడునామాలవాడు:** బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు రాత్రి 7 గంటల నుంచి స్వామి వారు ముత్యపు పందిరిలో కొలువు దీరిన మూడు నామాల వాడు భక్తులను అభయ హస్తంతో చల్లని దీవెనెలు అందించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారు ముత్యాల పందిరిలో కాళీయ మర్ధన చిన్నిక్రిష్ణుని అవతారంలో అనుగ్రహించారు. నవరత్నాలలో ముత్యము ఒకటి. ముత్యం చంద్రునికి ప్రతీక. ఆరోగ్య ప్రధాతగా కూడా చంద్రున్ని కొలుస్తారు. చల్లదనాన్ని ప్రసాదించే చంద్రుని ప్రతీకగా చెప్పే ముత్యపు పందిరిలో కొలువైన శ్రీవారు భక్తులను తన చల్లని చూపుతో దీవించగా భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు.

**కన్నుల పండువుగా ఊంజల సేవ:** బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం 5.30గంటల నుంచి స్వామి, అమ్మవార్లకు ఊంజలసేవను కన్నుల పండువుగా నిర్వహిస్తున్నారు. అన్నమయ్య సంకీర్తనలు, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి ఊంజల సేవ వైభవంగా సాగింది. ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఊయలపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చి ప్రత్యేకంగా పూజలు, హారతులు అందించి ఊంజల సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డితో పాటు గ్రామపెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కాయగూరల వితరణ : ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిత్యాన్నదాన కార్యక్రమానికి అవసరమైన కాయగూరలను పలమనేరుకు చెందిన పలువురు దాతలు ముందుకొచ్చి మూడు ప్రత్యేక వాహనాలలో తరలించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన ఈ ప్రాంతం నుంచి 14 ఏళ్లుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి 340లోడ్ల కాయగూరలను వితరణగా అందించడం గొప్ప విషయం అన్నారు. పలమనేరుకు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక స్థానాన్ని నిలిపిన దాతలందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. భవిష్యత్తులోనూ మరింత మంది దాతలు ముందుకొచ్చి ఆ స్వామి వారి సేవలో పాత్రలు కావాలని, ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆ దేవ దేవుని కటాక్షాలు మనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాయగూరలను వితరణగా అందిస్తున్న దాతలను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, నాయకులు ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, మధన్,శ్రీధర్, బిఆర్సి కుమార్, కిరణ్, ఖాజా, చాంద్ బాషా, హనీఫ్, మాబాషా,సుదర్శన్ బాలాజీ, సోమశేఖర్ నాయుడు, దీపికా కృష్ణమూర్తి,కృష్ణారెడ్డి,సుధాకర్,సుబ్బ నాగయ్య, అల్లాబక్షు వీరప్ప, పర్వీన్,లోకేష్,సురేష్,వెంకటరమణ, మురళీ కృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ మురళి, రవీంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

# విద్యతోనే ఉన్నత ఆశయాలు సాధ్యం

**- జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ సుదర్శన రావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్య తోటే ఉన్నత ఆశయాలు సాధ్యమవుతుందని అనంతపురం జిల్లా జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ఛాన్సర్ సుదర్శన రావు తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక ఇరువారం నందుగల శ్రీ బాల త్రిపుర సుందరి కళ్యాణ మండపం నందు శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి సీతమ్స్ కళాశాల మేనేజింగ్ ట్రస్టీ కల్పజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ఛాన్సర్ సుదర్శన రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే విద్య అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని కావున విద్యార్థులు తమ జీవిత ఆశయాలను సాధించేంతవరకు ఇతర విషయాలపై దృష్టి మరణించకుండా ఉన్నత విద్యలపై దృష్టి సారించాలన్నారు. సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇవ్వడం జరిగిందని, సీతమ్స్ కళాశాల వ్యవస్థాపకులు దివంగత ఎంపీ, మాజీ టిటిడి చైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు ఆశయాలను నెరవేర్చడంలో భాగంగా కళాశాల యాజమాన్య బాధ్యతలు స్వీకరించిన కల్పజ ఆధ్వర్యంలో సీతమ్స్ విద్యాసంస్థ విద్యార్థులకు ఆధునిక విద్యా విధానాన్ని అందజేస్తూ విద్యార్థుల ఉన్నతికి దోహదపడుతోందని అన్నారు. అనంతరం గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రముఖులచే ప్రొవిజనల్ సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతమ్స్ కళాశాల సెక్రటరీ డి.కె.బద్రి నారాయణ, చైర్మన్ రంగనాథం, సలహాదారు కె.ఎల్.నారాయణ, ప్రిన్సిపాల్ ఎన్.వెంకటాచలపతి విద్యార్థులు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## పూకా విజయ్ కుమార్‌కు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూకా విజయ్‌కుమార్‌ను ఉమ్మడి చిత్తూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గుంటి కోవెల తిరుమల ఆచారి ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహర్చారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూకా విజయ్ కుమార్ చేసిన సేవలను గుర్తించి నారా చంద్రబాబునాయుడు డైరెక్టర్ గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ కోసం కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వీరబ్రహ్మేంద్ర స్వామి వేడుకున్నారు. తనకిచ్చిన పదవి బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని పూకా విజయ్‌కుమార్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు ఉమాపతిచారి, అశోక్ చారి, ప్రసాద్ చారి, రామచంద్రచారి, గోవిందాచారి, నాగార్జునచారి, మనీచారి, కేశవాచారి పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ చలపతి కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పలమనేరు మేజర్‌న్యూస్:** గంగవరం మండలం సాయి శ్రీనివాస్ నగర్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఈ.టీ చలపతి కుటుంబీలను పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి ఆదివారం పరామర్శించారు. బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న చలపతి కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఇలా ఉండగా ఆదివారం ఆయన శుభస్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై చలపతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తన సంతాపంతో పాటు సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు బీఆర్సి కుమార్, బాస్ అధ్యక్షులు రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నాయుడును పరామర్శించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి



**పలమనేరు మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలమనేరు వైయస్సార్సీపి రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు ని పరామర్శించిన మాజీ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎం కోటూరు గ్రామంలో నివాసం ఉంటున్న వైసిపి రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం బాగా ఉందని వైసిపి కన్వీనర్ బాలాజీ నాయుడు ఆయనకు తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ్ ను, పలకరించడానికి గ్రామంలో ఉన్న మహిళలు పురుషులు పెద్ద సంఖ్యలో వారి వద్దకు చేరుకున్నారు. సింగల్ విండో అధ్యక్షులు రాజారెడ్డి, వైస్ ఎంపీపీ జయశ్రీ, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, కృష్ణమూర్తి, మురళీకృష్ణ, చెంగారెడ్డి, నరేష్,వైసిపి నాయకులు, కార్యకర్తలుభారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి కి సన్మానం

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పలమనేరు పాతపేటలోని దుర్గా నగర్ కాలనీలో శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలకు పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించిన ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కె.వి.రమణ ,సిపి ప్రకాష్, కమిటీ సభ్యులు కే.ఎస్ తిరుమలరావు, యువరాజు, సురేష్, శివ, శరవణ రామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వైసీపీ కన్వీనర్ మోహన్ రెడ్డి పరామర్శించిన- పెద్దిరెడ్డి

**పలమనేరు మేజర్ న్యూస్ :** గంగవరం మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని ఆయన స్వగృహంలో వారిని వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ కలిసి పరామర్శించడం జరిగింది. మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరితగతిన కోలుకొని యధావిధిగా కార్యక్రమాలలో పాల్గొంటారని వారికి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, జడ్పిటిసిపార్వతి చంద్ర, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద,చెంగారెడ్డి, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు..సామాజిక సంఘ సేవకుడు చిన్నబ్బ మృతి

**శ్రీరంగరాజపురం, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామజిక సంఘ సేవకుడు,అలుపెరుగని పోరాటయోధుడు, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన చిన్నబ్బ ఆకస్మాత్తుగా ఆదివారం మృతి చెందాడు. వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇతని మృతికి సంతాపం వ్యక్తం చేసారు. పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన చిన్నబ్బ అంత్యక్రియలు రేపు సోమవారం మధ్యాహ్నం జరుగునట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అనుమతి లేని మద్యం పట్టి వేత

**శ్రీ రంగరాజపురం, మేజర్ న్యూస్:** పుల్లూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, అనుమతి లేని మద్యం విక్రాయించడాన్ని, కొందరు అనుమాయులు ద్వారా పోలీసులకి సమాచారంవచ్చింది. ఆ మేరకు ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఆదివారం రాత్రి మద్యం విక్రెడుని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. కేసు పరిశీలనలో ఉన్నట్లు ఏ ఎస్ ఐ తెలిపారు.

## నూతన మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం



**తిరుపతి ఎక్సైజ్ మేజర్‌న్యూస్:** జిల్లాలోని (11) ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పరిధిలో నోటిఫై చేయబడిన (227) మద్యం షాపుల వారీగా వాటికి, ఆన్‌లౌన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో దరఖాస్తులను ఎక్సైజ్ శాఖ అధికారులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తు చేసుకొనేందుకు ఈ నెల 9వ తేదీ సాయంత్రంలోపు అవకాశం ఉంది. మద్యం షాపులకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులందరూ లేదా వారి ప్రతినిధి ఈ నెల 11వ తేదీన తిరుచానూరు రోడ్డులో గల శిల్పారామం వద్ద ఏసీ ఫంక్షన్ హాలులో లాటరీ ద్వారా నిర్వహిస్తారు. అందులో తప్పకుండా హాజరు కావలెను. హాజండాటానికి వచ్చు అభ్యర్థులు, వారికి జారీ చేయబడిన దరఖాస్తు డాక్యుమెంట్లతో పాటు ఐడీ, ప్రూఫ్ పత్రాలను వెంట తీసుకుని రావాలని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను https://hpfsproject.com, Online, Enroll చేసుకోవాలి. ఈ Enroll చేసుకొనుటకు అభ్యర్థి యొక్క ఆధార్ కార్డ్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు. తీసుకోవాలి. Enroll చేసుకొన్న తరువాత ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తును సమర్పించేవారు Non-Refundable దరఖాస్తు రుసుం రూ. 2లక్షలను చెల్లించుటకు మూడు విధాలుగా సదుపాయం ఉంది. అందులో (1).నెట్ బ్యాంకింగ్, డెబిట్‌కార్డు , క్రెడిట్ కార్డుద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చును. (2). దరఖాస్తుదారుని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొన్న తరువాత జనరేటు అయిన చలానాను ఎస్‌బీఐ బ్యాంక్‌లో నేరుగా చెల్లించాలి. (3). Offline, Demand Draft(DD2 District Prohibition & Excise Officer, Tirupati పేరుపై తీసుకుని, దరఖాస్తు ఆన్‌లైన్' ద్వారా నమోదు చేసుకొనేటప్పుడు ఆ వ్యక్తి డీడీ వివరాలను పొందుపరచి, సంబంధిత ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు ఆమోదం పొంది, దరఖాస్తును నిజ నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని మద్యం షాపులకైనా దరఖాస్తు చేసుకొనేందుకు వెసులుబాటు ఉంది. అలా దరఖాస్తు చేసుకొన్న వ్యక్తులకు లాటరీ ద్వారా ఎన్ని మద్యం షాపులైనా కేటాయించబడును. మద్యం షాపు కేటాయించిన తరువాత షాపు పొందిన వ్యక్తి సదరు షాపును నోటిఫై చేసిన మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపాలిటీ / మండాల్లో వ్యాపార సౌలభ్యం నిమిత్తం అభ్యర్థి కోరిన చోట నిబంధనలకు అనుగుణంగా ఎక్కడైనా షాపును నిర్వహించవచ్చు. లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయించబడినవారు. అదే రోజున (11వ తేదీన) 1/6 వ వంతు లైసెన్స్ ఫీజును వేదికలో ఏర్పాటు చేయబడిన కౌంటర్ల వద్ద చెల్లించాలి. మద్యం షాపు లాటరీ ద్వారా పొందినవారు వారి యొక్క మద్యం లైసెన్స్ ఫీజును వారి వెసులుబాటు నిమిత్తం, ఒక్క సంవత్సరానికి ఆరు(06) కాంతులుగా విభజించడమైంది. దీని వలన ఉన్నఫలంగా అధిక పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. లాభాలు గడించవచ్చు. మొదటి కంతు చెల్లించిన తరువాత, మిగిలిన ఐదు కంతులకు 1/6 వ వంతు"లైసెన్స్ ఫీజు విలువకు ఏదైన ఒక్క Scheduled Bank, Bank Guarantee 2 షాపు కేటాయించిన తేది నుండి ఒక్క నెల లోపు సమర్పించవలసి ఉంటుంది. అభ్యర్థుల సౌలభ్యంకు ఒక్క సంవత్సర కాలానికిగాను లైసెన్స్ చెల్లించవచ్చును. ఫీజును ఆరు కంతులలో దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల ఆఖరు 09తేదీ సాయంత్రం 05:00 గంటల వరకు మాత్రమే ఉన్నందున, అభ్యర్థులు చివరి రోజు హడావిడి వదిలి మెందుగా నేడు, రేపు (7,8వ తేదీల్లో)ముందస్తుగా దరఖాస్తు చేయడానికి సూచించడమైనది. ఏవరైనను అభ్యర్థి తను హాజరగుటకు కుదరని పక్షంలో ఆతరైజేషన్ లెటర్‌ను వేదికకు హాజరు అయ్యే సౌలభ్యం కలదు. ఉచిత సలహాలు, ఫిర్యాదుల కోసం 040424 25520 నెంబర్‌ను సంప్రదించాలని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

## ఎస్వీయూలో "జక్కదొన" పుస్తకావిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సుప్రసిద్ధ రచయిత ఆర్ సి కృష్ణస్వామిరాజు రచించిన జక్కదొన కథా సంపుటి పుస్తకావిష్కరణ సభ శ్రీ వేంకటేశ్వర విశ్వవిశ్వవిద్యాలయంలో ప్రాచ్య పరిశోధన సంస్థ (ఓఆర్ఐ) ఆధ్వర్యంలో సెనేట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ సలహా దారు. కేవస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ కృష్ణస్వామిరాజు తాను పుట్టి పెరిగిన చిత్తూరు జిల్లా సామాజిక మూలాలను అక్షర రూపంలో నిక్షిప్తం చేస్తున్న రచయిత కృష్ణస్వామిరాజు అని కొనియాడారు. మాట కంటే రాత గొప్పదని అనుభవాలను కథల రూపంలో సాహిత్యలోకానికి అందిస్తున్నటువంటి రచయితలు అభినందనీయులన్నారు. ఒక పాలనాధికారిగా తెలుగు భాష మాట్లాడడం, పాలనలో ఉపయోగించడం ఆనందాన్నిస్తుందన్నారు. ఎస్వీయూలో తాను ఇంజనీరింగ్ చదివిన రోజులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రాచ్య పరిశోధనా సంస్థ సంచాలకులు ఆచార్య పిసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్సీ కృష్ణస్వామి రాజు ఇప్పటివరకు 450 కథలను రాశారని, ప్రతి కథ పాఠకుణ్ణి చదివిస్తాయని అన్నారు. అవి విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో బోధనాంశాలుగా ఉండదగినవని పేర్కొన్నారు. ఆయన రాసిన కథల మీద ఉన్నత విద్యా మండలి "గాండ్ల మిట్ట" కథా సంపుటిపై టాక్ ఆఫ్ ది బుక్ కార్యక్రమం కూడా నిర్వహించారని గుర్తుచేశారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు మాట్లాడుతూ తెలుగులో కథాసాహిత్యం తెలుగు భాష పుట్టినప్పటినుంచి ఉందని,ఆ పరంపరలో వచ్చిన ఆర్ సి కృష్ణస్వామిరాజు కథలు ప్రతి ఒక్కరిని చదివిస్తాయని, తాను సాహిత్య విద్యార్థిని కాకపోయినా ఆయన రాసిన జక్కదొన కథలను చదివానని, కథలో మొత్తం మంచివారే కనబడుతున్నారని, ప్రతినాయక పాత్రలు అస్సలు కనపడవని, ఇది ఉత్తమ కథారచయితకు ఉండాల్సినటువంటి ముఖ్య లక్షణమని అన్నారు. సభకు గౌరవ అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ కృష్ణస్వామిరాజు రాసిన జక్కదొన కథ సంపుటిలో కొన్ని కథలు కన్నీరు పెట్టిస్తాయని, ప్రతి కథ మానవీయకోణంలో సాగిందని, ప్రతి కథలోనూ పాత్రలు సహృదయ దృక్పథాన్ని కలిగి ఉన్నాయని, అవి మన హృదయాలను హత్తుకుంటాయని అన్నారు. సభకు ప్రత్యేక అతిథిగా విచ్చేసినటువంటి మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎలిజిబెత్ జయకుమారి మాట్లాడుతూ తాను కృష్ణస్వామిరాజు కథలకు అభిమానినని, ఆ అభిమానమే నన్ను ఇంతదూరం రప్పించిందని, ఆయన రచనలపై తన వద్ద పరిశోధన కూడా జరిగిందని చెప్పుకొచ్చారు. జక్కదొన సంపుటిలో"డబ్బు పాపిష్టిది" నుంచి "గోల్కొండ చూసి వత్తము రండి" మొత్తం 21 కథలను చక్కగావిశ్లేషణ చేశారు. జక్కదొన కథా సంపుటిలోని కథలు పాడైపోతున్న సమాజానికి ఔషధం లాంటిదని కితాబిచ్చారు. చివరగా రచయిత ఆర్ సి కృష్ణస్వామిరాజు స్పందిస్తూ తాను సామాజిక బాధ్యతతోనే కథలు రాస్తున్నానని అన్నారు. మధురాంతకం రాజారాం, కృష్ణారెడ్డి తనకు ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులను వేదిక మీదికి ఆహ్వానించి, వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో నడుంపల్లి సత్యనారాయణ రాజు, ఆకుల మల్లేశ్వరరావు, డా. మౌని, దామోదర నాయుడు, రాజేశ్వరమ్మ, సుభాషిని, గోవిందరాజు, రచయితలు సాకం నాగరాజు, నెమిలేటి కిట్టన్న, తోట వెంకటేశ్వర్లు, మన్నవ గంగాధర ప్రసాద్ , యువశ్రీ మురళి, రాజశేఖర్, పరిశోధకులు చంద్రయ్య, యోగేశ్వరరావు, సంతోష్ కుమార్, హరికృష్ణ, సాహితీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్య.కా.స జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు సీపీఐ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 8న నిర్వహించనున్న సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి భూమి దక్కినప్పుడే పేదరికం నిర్మూలించబడుతుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాలు కొనసాగించేందుకు ఈ నెల 8వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సంఘం తిరుపతి జిల్లా జనరల్ బాడీ సమావేశానికి రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, సీపీఐ సీనియర్ నాయకులు వేట శ్రీనివాసులు, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి ఎన్ శ్రీనివాసమూర్తి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కె నారాయణ, ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా తదితరులు పాల్గొన్నారు.